మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
గురువారం | 18 జూన్ | 2026 | పేజీలు: 10

డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు గుంటూరు కలెక్టరేట్లో మర్యాద పూర్వక స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,డి ఆర్ ఓ షేక్ ఖాజావలి

4 లో





# యోగాతో ఆనంద యోగం

నిత్య యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రతిఒక్కరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

8 లో

పి.మీరాహుస్సేన్ ఖాన్

సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. యోగాతో ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని.. అందువల్ల ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్రలో భాగంగా బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని బీఆర్టీఎస్ రోడ్డులో నిత్యయోగా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా సాధన అత్యంత అవసరమని పేర్కొన్నారు. -విజయవాడ, మనంబ్యూరో

## సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్‌కు కలెక్టర్ ఘన సన్మానం

వెంకటేశ్వర ప్రసాద్ సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ బాలాజీ

6 లో





8 లో

## వర్షపు నీటి నిల్వల నివారణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

# సమష్టి కృషితో ఆదర్శ బ్లాకుగా ఆకాక్షింత బ్లాకు

9 లో



ఇప్పటికే 27 ప్రగతి సూచికల్లో 100 శాతం ప్రగతి

మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధికి చర్యలు

జల్జీవన్ మిషన్ పనులపై ప్రత్యేక దృష్టి

పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు

## నందిగామలో న్యాయవాదుల విధుల బహిష్కరణ



**నందిగామ,జూన్17(మనం న్యూస్):** నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఏలూరుకు చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాస్ బాబు ఇంటిపై జరిగిన దాడి, పోలీసుల అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా వారు ఖండించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తిరువూరు నగర పంచాయతీనా.. మున్సిపాలిటీనా?



**తిరువూరు,జూన్17(మనం న్యూస్):** తిరువూరును గ్రేడ్-2 పురపాలక సంఘంగా (మున్సిపాలిటీ) అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం 3 నెలల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. అయినా పట్టణంలో, చివరికి పురపాలక కార్యాలయంపై కూడా ఇంకా 'నగర పంచాయతీ' బోర్డులే దర్శనమిస్తున్నాయి. దీంతో అప్గ్రేడ్ ప్రక్రియ పూర్తిగా అమలులోకి వచ్చిందా లేదా అని స్థానికులు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు దీనిపై స్పష్టత ఇచ్చి, బోర్డులు మార్చాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటింటికి ఎమ్యూనరేషన్ ఫారం అందచేత

**నందిగామ,జూన్17(మనం న్యూస్):** ఎస్ఐఆర్ సర్వే లో భాగంగా ఇంటింటికి ఎమ్యూనరేషన్ ఫారాలు సర్వే నిమిత్తం 91వ బూతులో ఇంటింటికి సర్వే నిమిత్తం మాజీ వార్డు కౌన్సిలర్ మారం అమరయ్య, వార్డు టిడిపి అధ్యక్షులు అన్నవరపు వెంకటేశ్వరరావు మరియు బిఎల్ఎ చవట నాగేశ్వరావు బిఎల్ఓ జోష్ణ పాల్గొని బూత్ లో ప్రజలందరికి ఎస్ఐఆర్ గురించి పూర్తి వివరంగా తెలియపరచి సర్వే లో పాల్గొని అధికారులకు సహకరించవలసినదిగా కూరటం జరిగినది.



## నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్



▶▶ **ఏసీపీ శ్రీనివాస్**

**కంచికచర్ల,జూన్17(మనం న్యూస్):** నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్లలో జరిగిన భారీ బంగారు ఆభరణాల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 4వ తారీఖున జరిగిన ఈ దోపిడీలో 374 గ్రాముల బంగారం, రూ.50 వేల నగదు చోరీకి గురయ్యాయి. సాంకేతిక ఆధారాల సాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.52 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వైవివియల్ నాయుడు, ఎస్ఐ విశ్వనాధ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్మోతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం!




▶▶ **చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి..**

▶▶ **యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాట్రగడ్డ వెల్లడి**

**గాంధీనగర్, జూన్ 17 మనం న్యూస్ :** తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' (కృత్రిమ గుండె-ఊపిరితిత్తుల పరికరం) విధానం ఒక సంజీవనిలా మారుతోందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాట్రగడ్డ తెలిపారు. బుధవారం విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేఖరుల సమావేశంలో ఆమె ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను మరియు మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రాణం నిలిపే 'ఎక్మో' (కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం: చివరి దశ 'ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్' లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో-వీనస్ ఎక్మో' లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని. ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది. ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్ను అందించి, కార్బన్ డయాక్సైడ్ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది. ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు, దాత దొరికేవరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి కృష్ణ కాట్రగడ్డ వివరించారు. సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి: ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ.. గుండె-ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని. ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.

### విజయవంతమైన రికవరీ విధానం

శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి కృష్ణ కాట్రగడ్డ వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం ఏజీఎం వెంకటేశ్వరరావు వీరంకి, మేనేజర్ రెంటాలా విజయ్ కుమార్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## నందిగామ నియోజకవర్గం స్థానిక ప్రజాప్రతినిధికి ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయి గా మారింది

▶▶ **డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**



**నందిగామ,జూన్17(మనం న్యూస్):** కేంద్రీయ విద్యాలయం, 100 పడకల ఆసుపత్రి మంజూరు పై... వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తాను చర్చకు ఎక్కడైనా సిద్ధమని... స్థానిక ప్రజాప్రతినిధి దమ్ముంటే చర్చకు రావాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. హనుమంతుపాలెం టిడ్కో పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో... కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవనానికి కేటాయించిన స్థలాన్ని స్థానిక పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు. నందిగామకు కేంద్రీయ విద్యాలయం మంజూరుకు.. కేంద్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా హనుమంతుపాలెంలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి... మున్సిపల్ అప్రూవల్ ద్వారా స్థలాన్ని చదును చేయించి... రూ.80 లక్షల వ్యయంతో అప్రోచ్ రోడ్డును కూడా ఏర్పాటుచేసి... భవన నిర్మాణానికి సాయిల్ టెస్ట్ నిర్వహించి... కేంద్రీయ విద్యాలయం వారికి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది ... మరి టిడిపి నేతలు 1 సెంటు కూడా కేటాయించలేదు - చూపించలేదు అని ఏ విధంగా నోటికి హద్దు -పద్దు లేకుండా మాట్లాడుతున్నారు. అదేవిధముగా తాత్కాలిక తరగతుల నిర్వహణకు సంబంధించి ఆనాడే మధిర రోడ్డులోని పురాతన మహిళ పాలిటెక్నిక్ భవనాన్ని... తీర్చిదిద్ది తరగతుల నిర్వహణకు సంబంధించిన చేసిన ఏర్పాట్లను.. కేంద్రీయ విద్యాలయ అధికారులు కూడా పర్యవేక్షించటం, పరిశీలించడం జరిగింది. ఆనాడు కేంద్రీయ విద్యాలయం కోసం ప్రణాళిక చేసింది ఎవరో ?... కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరుకు ఎన్నిసార్లు -ఎంతమంది అధికారులతో మాట్లాడామో - మంజూరు చేయించి... శాశ్వత భవన నిర్మాణానికి - తాత్కాలిక తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది ఎవరో... నందిగామలో అందరికీ తెలుసు... దానికి సంబంధించిన ప్రతి ఉత్తర్వు - ప్రతి రికార్డు కూడా నేటికి మున్సిపాలిటీ ఆఫీస్ లోనే ఉందని తెలియచేసారు. ఆనాడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అన్ని పనులు మున్సిపాలిటీ ద్వారానే... నిర్వహించాం.. కావాలంటే అధికారులు అడిగి తెలుసుకోండి... అంతేకానీ పచ్చి అబద్ధాలు.. దగా మాటలతో - ప్రజలను మోసం చేయలేరు... నేటి టిడిపి ప్రభుత్వంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిందని చెప్పుకోవడం కంటే నీచమైన - దిగజారిన - మీ జ్ఞానానికి నిదర్శనం ... ఆనాడే హనుమంతుపాలెంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేసి.. జిల్లా కలెక్టరు - కేంద్రీయ విద్యాలయం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. మరి నేడు దానిని 100 పడకల ఆసుపత్రి స్థలాన్ని మార్చినట్లు - తీసుకువెళ్లి రాఘవాపురం కొండలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారు.హనుమంతుపాలెంలో భవన నిర్మాణానికి చేసిన ప్రజాధనాన్ని వృధా చేసి .. కావాలనే దుర్దేశంతో ఆ స్థలాన్ని ఎంపిక చేయకుండా మార్చారు. ఆనాడు మేము ప్రతిపాదనలు సిద్ధం చేసి- ప్రణాళికలు తయారు చేసి... మంజూరుకు అన్ని రకాల ప్రమాణాలను అనుసరించాక.. కేంద్ర ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అది ఆలస్యమైతే... నేడు మీరు స్థలం మార్చి... మేమే మంజూరు చేయించాం అంటే జనం నవ్విపోతారు... అయినా 'మీకేం సిగ్గులే' ... ఆనాడు మేము కేంద్రీయ విద్యాలయం భవనానికి కేటాయించిన చేసిన అదే స్థలాన్ని... నేడు మీరు ఆయుష్ ఆస్పత్రి నిర్మాణానికి ఏ విధంగా కేటాయిస్తారు ?... ఆనాడు మా ప్రభుత్వంలో ఈ స్థలాన్ని చదును చేసి - అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేస్తే - నిర్మాణానికి అనుకూలంగా స్థలాన్ని మార్చితే... నేడు మీరు ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించుకున్నారు ...వీటిపై ఎక్కడ - చర్చకు సిద్ధమన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెడీగా ఉంది... మున్సిపాలిటీ ఆఫీస్ లో అయినా - గాంధీ సెంటర్లో అయినా చర్చకు సిద్ధం... మున్సిపాలిటీ ఆఫీసులో చీపుర్లలో అవినీతి ఎలా చేయాలి ? డీజిల్ లో డబ్బులు ఎలా దొబ్బాలి - బ్లీచింగ్ పౌడర్ లో దోపిడి ఎలా చేయాలి ? అని సలహాలిస్తూ... మీ దగ్గర చేరిన సలహాదారుడి మాటలు వింటే.. ఇటువంటి మాటలే వస్తాయి మీకు కూడా... మా దగ్గర నుండి మీ దగ్గర చేరిన వ్యక్తి ఆలోచనలు ఇంతటి నీజమైనవే ...ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిల్ సభ్యులు, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు నోటుపుస్తకాల పంపిణీ

- ఇబ్రహీంపట్నంలో అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- ఏపీడబ్ల్యూజెఎఫ్, ఏపీబిజెప ఆధ్వర్యంలో కార్యక్రమం



ఇబ్రహీంపట్నం,జూన్17(మనం న్యూస్): మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు బుధవారం ఇబ్రహీంపట్నంలోని స్వర్ణ కన్వెన్షన్ హాల్లో నోటుపుస్తకాలు, జామెంట్రీ కిట్స్ పంపిణీ చేశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా పుస్తకాలను అందజేశారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్), ఏపీ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబిజెఏ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారి కుటుంబాలకు అండగా ఉండడం తన బాధ్యత అన్నారు.పగలు, రాత్రి తేడా లేకుండా వార్తల కోసం శ్రమించే మీడియా సోదరుల పిల్లల చదువులకు సాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం తరఫున జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇచ్చే విధంగా సిఫారసు చేస్తానన్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు నగరవనంను జర్నలిస్టులు సందర్శించాలని కోరారు. ప్రకృతి రమణీయమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందరూ ఆస్వాదించాలన్నారు. అమరావతికి మణిహారమైన దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఏపీడబ్ల్యూజెఎఫ్, ఏపీబిజెఏ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఎప్పుడూ సానుకూలంగా స్పందిస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, మీడియా సోదరులు పాల్గొన్నారు.

# రాయనపాడు రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తొలి దశలో సుమారు రూ.

- పిట్టల శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్





నందిగామ,జూన్17(మనం న్యూస్): కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విజయవాడ పర్యటనలో భాగంగా రాయనపాడు రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాయనపాడు రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తొలి దశలో సుమారు రూ. 19.90 కోట్ల నిధులను కేటాయించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. ఈ నిధులతో స్టేషన్ భవనాన్ని ఆధునిక రూపంలో తీర్చిదిద్దడంతో పాటు, విశాలమైన వెయిటింగ్ హాల్స్, డిజిటల్ ప్రయాణికుల సమాచార వ్యవస్థ, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు, ఆధునిక మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, పార్కింగ్ మరియు సర్క్యులేటింగ్ ఏరియా అభివృద్ధి చేయబడ్డాయి. ఇంతకుముందు అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద రాయనపాడు స్టేషన్ పునరాభివృద్ధి పనులకు రూ. 12.13 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి, అనంతరం అదనపు సౌకర్యాలతో మొత్తం ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ. 19.90 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం రాయనపాడు రైల్వే స్టేషన్ అత్యాధునిక రూపాన్ని సంతరించుకుంది. విమానాశ్రయాన్ని తలపించేలా రూపొందించిన ప్రధాన ప్రవేశ ద్వారం, విస్తృతమైన ప్లాట్ఫారమ్లు, ఏసీ వెయిటింగ్ హాల్స్, మెరుగైన లైటింగ్ వ్యవస్థ, పరిశుభ్రమైన వాతావరణం మరియు ప్రయాణికుల సౌకర్యాల కల్పనతో ఈ స్టేషన్ విజయవాడకు ప్రత్యామ్నాయ రైల్వే హబ్గా ఎదుగుతోంది. ఈ సందర్భంగా పిట్టల శ్రీదేవి మాట్లాడుతూ,'రాయనపాడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కోట్లది రూపాయల నిధులను వెచ్చించింది. దీని ద్వారా విజయవాడ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పర్యటన ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది' అని పేర్కొన్నారు.

# చింతమనేని అరాచకాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం



- కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకాలు, ప్రశ్నిస్తే దాడులు, కేసులు
- జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, జూన్ 17 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలపై దాడులు అనంతరం వారిపైనే కేసులు నమోదు చేసే పరిస్థితి నెలకొందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యవహారశైలి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని, ఇటువంటి ఘటనలు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన కలిగిస్తున్నాయని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఏలూరులో న్యాయవాది ఈడుపుగంటి శ్రీనివాసబాబు నివాసం వద్ద జరిగిన ఘటనలో ఎమ్మెల్యే ప్రవర్తన తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. పోలీసుల సమక్షంలోనే ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, ఇప్పటి వరకు సంబంధిత ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన విమర్శించారు. ఇదే ఘటన ప్రతిపక్ష నాయకులు లేదా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసి ఉంటే ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించేదా అని ప్రశ్నించారు. టీడీపీ అధిష్ఠానం ఇప్పటి వరకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం ద్వారా ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తోందని ఆయన నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి, అనంతరం వారిపైనే కేసులు నమోదు చేసే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన కొనసాగుతోందా లేక రాజకీయ కక్ష సాధింపుల కోసం 'రెడ్బుక్ పాలన' అమలవుతోందా అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోందని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, అధికార పార్టీ ప్రజాప్రతినిధులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై పక్షపాతం లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, మండల కార్యదర్శి గడ్డం రామకృష్ణ, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, ఒంగోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్, దారెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న దేవినేని అవినాష్ , తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట జూన్ 17 మనం న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారిని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ , జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖశాంతులతో కలగాలని వారు శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు నేతలు తెలిపారు.

# ధర్ గ్యాంగ్ సంచారం పట్ల పోలీసు వారి హెచ్చరిక




జగ్గయ్యపేట జూన్ 17 మనం న్యూస్ : ధర్ గ్యాంగ్ చిల్లకల్లు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న అందువల్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరికీ చిల్లకల్లు పోలీస్ స్టేషన్ వారు ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాము. ఈ సందర్భంగా అనుమానితులకు సంబంధించిన ఫోటోలతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు.'ధర్ గ్యాంగ్' గా గుర్తింపు పొందిన దోపిడీ ముఠా మన పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ ముఠా సాధారణంగా నలుగురు నుంచి ఐదుగురు సభ్యులతో కలిసి తిరుగుతూ దోపిడీలకు పాల్పడే అవకాశం ఉంది. వీరి వద్ద కత్తులు, ఇనుప రాడ్లు వంటి ప్రమాదకర ఆయుధాలు ఉండే అవకాశం ఉంది. కాబట్టి, మీరు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో, అలాగే పొలాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే ముందు, మీ ఇంట్లో ఉన్న బంగారం, నగదు మరియు ఇతర విలువైన వస్తువులను సురక్షితమైన ప్రదేశంలో లేదా బ్యాంకు లాకర్లో భద్రపరచండి. మీ గ్రామంలో లేదా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపించినా, వెంటనే చిల్లకల్లు పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి. స్వయంగా వారిని అడ్డుకునే ప్రయత్నం చేయకండి. సంప్రదించవలసిన నంబర్లు: చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. గారు: 94407 96465

# జగ్గయ్యపేటలో కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు



జగ్గయ్యపేట జూన్ 17 మనం న్యూస్: ఏలూరు బార్ అసోసియేషన్ న్యాయవాది ఇడుపుగంటి శ్రీనివాస బాబు పై అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూ... జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలును విజ్ఞప్తి చేశారు మరియు దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు , రాయపూడి శ్రీనివాసరావు, టి యల్ నరసింహారావు, రావూరి లక్ష్మీనారాయణ, డి. వెంకటకృష్ణ, బి.చిన్న గాంధీ, నరేష్, రాజశేఖర్, కరుణాకర్, శేషుకుమారి, గురువులు రాజు, అంకమరాజు, శ్రీధర్ దాసరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు బయలుదేరిన టీడీపి శ్రేణులు



మైలవరం జూన్ 17 మనం న్యూస్ ః స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ రెండు సంవత్సరముల విజయోత్సవ సభలో పాల్గొనేందుకు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరం నుండి బయలుదేరి వెళ్లిన టిడిపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నతుకులు, కార్యకర్తలు తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు గుంటూరు కలెక్టరేట్లో మర్యాద పూర్వక స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,డి ఆర్ ఓ షేక్ ఖాజావలి



**గుంటూరు జూన్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)ః** స్థానిక సంస్థలలో బి సి రిజర్వేషన్ల పై అధ్యయనం చేసే డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు గుంటూరు కలెక్టరేట్లో మర్యాద పూర్వక స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,డి ఆర్ ఓ షేక్ ఖాజావలి.కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్ లో వివిధ వర్గాల ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వివిధ వర్గాల నుంచి అందిన వినతులు,సూచనలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపిన చైర్మన్ .హాజరైన జిల్లా బి సి వెల్ఫేర్ అధికారి మయూరి, జడ్పీ సీఈవో జ్యోతి బసు, ఇతర అధికారులు



## అధిక ఫీజులు కడుతున్న తల్లిదండ్రులారా.. మీ పిల్లలకు బోధించే టీచర్ల అర్హతలు తెలుసా.???

ప్రైవేట్ స్కూళ్లలో లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించే ఉపాధ్యాయుల అర్హతల గురించి తెలుసుకోవాలి... క్లాస్ టీచర్ పేరు, విద్యార్హతలు, శిక్షణ (డీ.ఎడ్, బీ.ఎడ్,టిఈటి,తదితర) అర్హతలు ఉన్నాయా లేదా అనేది తెలుసుకునే హక్కు తల్లిదండ్రులకు ఉంది. స్కూల్ యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, షూలు వంటి విషయాలపైనే కాకుండా ఉపాధ్యాయుల అర్హతల వివరాలను కూడా వెల్లడించాలి.ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుల పేర్లు, విద్యార్హతలు, అనుభవ వివరాలతో కూడిన జాబితాను పాఠశాల నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు తగిన అర్హతలు కలిగి ఉన్నారో లేదో పర్యవేక్షించడం యాజమాన్యాల బాధ్యత. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అర్హతలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలు నాణ్యమైన విద్యతో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలి. తల్లిదండ్రులు కేవలం ఫీజులు చెల్లించడం వరకే పరిమితం కాకుండా, తమ పిల్లలకు బోధించే ఉపాధ్యాయుల నాణ్యత గురించి కూడా ప్రశ్నించాలి. విద్యా ప్రమాణాల పెంపు కోసం ప్రైవేట్ పాఠశాలల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాల్సిన అవసరం ఉంది. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలి



### జగ్గయ్యపేట బాలుర హైస్కూల్లో క్లాస్ రూమ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట జూన్ 17 మనం న్యూస్ః విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో చదివి లక్ష్యసాధనకు కృషి చేయాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ పాఠశాలలో రే ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన ఆధునిక క్లాస్ రూమ్ను స్థానిక శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ అభినందిస్తూ, విద్యాభివృద్ధికి సేవా సంస్థలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలు కాకుండా విద్య పట్ల పూర్తి శ్రద్ధ కనబరచాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చెప్పే మంచి విషయాలను పాటిస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అమెరికాలో స్థిరపడిన యువ దాత శ్రీనా కొడాలి విద్యా రంగానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజానికి తిరిగి సేవ చేయాలనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. రే ఫర్ చేంజ్ సంస్థ విద్యా అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస వాతావరణం సృష్టించడంలో సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

అనంతరం పునరుద్ధరించిన క్లాస్ రూమ్ను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన తరగతి గదులు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు మెరుగైన ఫలితాలకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మిడ్ డే మీల్స్ నిర్వహణకు ప్రత్యేక షెడ్డు అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, పాఠశాలలో మిడ్ డే మీల్స్ షెడ్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. అనంతరం దాత శ్రీనా కొడాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రే ఫర్ చేంజ్ వ్యవస్థాపకురాలు కంఠమనేని హేమా తల్లిదండ్రులు కోటేశ్వరి, సుధాకర్ రావు, సంస్థ వాలంటీర్లు పబ్బిశెట్టి బాబ్జి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. హేమ మాధవి, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్లపై నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్లపై నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అందుకు ప్రత్యేక నిఘా కోసం సిబ్బందికి కేటాయించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్లను, అమరావతి రోడ్,ఆర్టీఓ కార్యాలయం రోడ్ లోని అన్న క్యాంటీన్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని,వ్యర్థాలను తక్షణమే తొలగించి,ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.నగర పరిధిలోని రోడ్లపై ఇష్టారాజ్యంగా చెత్త, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రదానంగా కొబ్బరి బోండాలు వంటి వ్యర్థాలు వచ్చే వీధి వ్యాపారులకు వ్యర్థాలను రోడ్ల పక్కన వేయవద్దని నోటీసులు ఇవ్వాలన్నారు.బహిరంగ ప్రదేశాలను అపరిశుభ్రంగా మార్చేలా వ్యవహరించే వారిపై భారీగా అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అదేవిధంగా,నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూడడంలో భాగంగా డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్ ను పూర్తిగా తీసివేయాలన్నారు. డ్రైన్ల నుండి తీసిన సిల్ట్ను రోడ్ల పక్కనే వదిలేయకుండా,ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే అక్కడ నుండి తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం అమరావతి రోడ్,ఆర్టీఓ ఆఫీస్ రోడ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్లల్లో పేదలకు అందుతున్న భోజన నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు, క్యాంటీన్లలో కల్పించిన తాగునీరు,కూర్చునే సదుపాయం వంటి వివిధ మౌలిక వసతులను పరిశీలించారు. క్యాంటీన్ల లోపల,వెలుపల పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు,జిఎంసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ,డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి,ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్,బయలాజిస్ట్ శేషయ్య, డిఈఈలు రమేష్ బాబు, వెంకటరమణ,ఎస్ఎస్ సోమశేఖర్, రాజేష్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న గొడ్డలి పార్టీ అధ్యక్షుడు మావిగాన్ రెడ్డి



▶▶ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఇబ్రహీంపట్నం,జూన్17(మనం న్యూస్): కులాలు, మతాల మధ్య గొడ్డలి పార్టీ అధ్యక్షుడు మావిగాన్ రెడ్డి చిచ్చు పెడుతున్నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయోత్సవ సభ బుధవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని సీఏ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. గుంటుపల్లి సీఏ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, రాజకీయ ప్రముఖులు, సీనియర్ నేతలు నాగుల్ మీరా, బుద్దా వెంకన్న, ఫరూక్ షుబ్లీ, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడకట్స్ చైర్మన్ శావల దేవదత్, నందిగామ నియోజకవర్గ సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు ముగింపు పలికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. సమాజంలో కులాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. 2019లో ఇచ్చిన హామీలను గత ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయిందని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని చూసి ఓర్చుకోలేక జగన్మోహన్ రెడ్డి పిల్లి శాపాలు పెడుతున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి 11 కు కూడా పనికిరాని వ్యక్తి. వచ్చే ఎన్నికలలో రాష్ట్రాన్ని విడిచి మావిగన్ రెడ్డి వెళ్ళిపోతున్నాడు. కూటమి ప్రభుత్వంలో కులాలకు మతాలకు అతీతంగా ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది. రాష్ట్ర భవిష్యత్తు, యువత సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం రాగానే రైతన్నల కన్నీరు తుడిచి వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకాలకు 15 కోట్ల రూపాయలు మరమ్మత్తులు నిధులు తీసుకొచ్చాం. నందిగామ కేంద్ర బిందువుగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్, కేంద్రీయ విద్యాలయం చరిత్రలో ఇవన్నీ సువర్ణ అక్షరాలతో లిఖించబడతాయి. నందిగామ పట్టణ ప్రజలకు కృష్ణా జలాలను అందించాలనే లక్ష్యంగా 103 కోట్ల రూపాయలతో (ఏఐఐయుబీ) మంచినీటి పైలెట్ ప్రాజెక్ట్ తీసుకురావడం జరిగినదిగత పాలకుల వైఫల్యం పూర్తిగా ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వం రాగానే తిరిగి నూతనంగా (జయంతి ఎర్రూపాలెం, నందిగామ టు పొక్కునూరు, చింతలపాడు టూ ఏటూరు, మొగులూరు చెవిటికల్లు, ఇలా అన్ని రోడ్లను) నిర్మించుకోవడం జరుగుతున్నాయి. నియోజకవర్గంలో సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందించి సీఎం సహాయ నిధి ద్వారా 1800 మంది లబ్ధిదారులకు 16 కోట్ల రూపాయల నిధులు అందజేయడం జరిగినది. నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ 27 కోట్ల రూపాయల నిధులతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టాం. నియోజకవర్గంలో 8.50 కోట్ల రూపాయలతో గోకులం షెడ్లను నిర్మించుకోవడం జరిగింది. రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో అనిమల్ హాస్టల్ నూతనముగా ప్రారంభించి చాలా సమర్థవంతంగా నడపడం జరుగుతున్నది. సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రోడ్లకు నిధులివ్వమంటే పట్టించుకోలేదన్నారు. అరాచక పాలనకు మావిగన్ రెడ్డి నాంది పలికాడన్నారు. ఏపీ ప్రజలు ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీని నమ్మి మోసపోయారన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత మంత్రి నారా లోకేష్ డబుల్ ఇంజిన్ సర్కారు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వాన్ని వరుసగా గెలిపించాలని కోరారు..

# అక్రమంగా నిర్మించిన షాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలి




▶▶ బాధితుడు జె.రవి కుమార్

గాంధీనగర్ జూన్ 17 మనం న్యూస్: మొగల్ రాజపురం శివాలయం వీధిలో ఉన్న శివరామప్రియ రెసిడెన్సీ నందు పార్కింగ్ ఏరియాలో రెండు షాపులు కన్స్ట్రక్షన్ చేసి అద్దెలకు ఇచ్చారని బాధితుడు రవిప్రకాశ్ తెలిపారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ స్థలం మొత్తం కూడా అపార్ట్ మెంట్ పార్కింగ్ కోసం కేటాయించబడిందని ఈ విషయమై మన విజయవాడ మున్సిపల్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టరు కు కంప్లైంట్ చేసామని అలాగే లోకాయుక్త లో కూడా కేసు ఫైలు చేసామని తెలిపారు.ఈ విషయం పై మున్సిపల్ కమీషనర్ ,కలెక్టర్ కాని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ఈనెల 11 నా ఉదయం 5.30కి క్రింద అక్రమ కట్టడం కట్టిన షాపులో షాట్ సర్క్యూట్ జరిగిందని మా అపార్టుమెంట్ వారు తక్షణమే స్పందించి ఫైర్ వారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి వెంటనే చర్యలు తీసుకోవటం జరిగింది. ఈ విషయంలో అపార్టుమెంట్ వాసులు చూసి వెంటనే స్పందించడం వలన పెద్ద ప్రమాదం తప్పిందని, చూడని పక్షంలో అపార్టుమెంట్ మొత్తం ఫైర్ అయ్యేదని మొత్తం 15 కుటుంబాలు నివసిస్తున్నాయని ఆ కుటుంబములలో చిన్నపిల్లలు, పెద్దవారు ఉన్నారని రోజు రాత్రిపూట ప్రాణ భయంతో ఏ నిమిషానికి ఏం జరుగుతుందని భయంతో .బ్రతుకుతున్నామని తెలిపారు. మున్సిపల్ యాక్టు ప్రకారం అక్రమ కట్టడాలని కూల్చేయవలసిన అధికారం మున్సిపల్ అధికారులకు ఉన్నా కూడా అటువంటి చర్యలు ఏమీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. దయచేసి కలెక్టర్ , విజయవాడ మున్సిపల్ కమీషనర్ అపార్టుమెంట్లో అక్రమంగా నిర్వహిస్తున్న షాపుల మీద మరియు వారికి సహకరిస్తున్న వారి మీద చర్యలు తీసుకోనీ న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలోడి.రాధాకృష్ణ,ఎం.డి.రామకష్ణ, యం.వి సుబ్బారావు, సి.హెచ్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే వైద్య సేవలు




▶▶ గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవల ప్రారంభం

▶▶ ఏడాదికి రూ.45 లక్షల వ్యయంతో మరో మెడికల్ వ్యాన్ ప్రారంభం

▶▶ ఏడాదికి 12,000 మందికి వైద్య సేవలు

▶▶ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సహకారంతో మొబైల్ వైద్య సేవలు

▶▶ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు: జూన్ 17 (మనం న్యూస్ ప్రతినిధి) ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో హెచ్డిఎఫ్సి(ఎృఊఇ)సహకారంతో, గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవలను కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

## పెమ్మసాని కామెంట్స్

గుంటూరు జిల్లా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ను అందుబాటులోకి తీసుకొచ్చాం.సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు,ఆరోగ్య సూచనలు ప్రజలకు వారి ప్రాంతంలోనే అందేలా ఈ సేవలు ఉపయోగపడతాయి. జిల్లాలో ఇప్పటికే రెండు మొబైల్ మెడికల్ వాహనాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. వాటి టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం.ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ నిర్వహణ కోసం ఏడాదికి సుమారు రూ.45 లక్షలు వెచ్చించనున్నాం.ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ,కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వైద్య సేవలను వారి గుమ్మం వద్దకే తీసుకురావడమే మా లక్ష్యం.

## హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రతినిధుల కామెంట్స్

డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గఘుసూచనల మేరకు నెలకు సుమారు 1,000 మంది ప్రజలకు,ఏడాదికి దాదాపు 12,000 మందికి ప్రయోజనం చేకూరేలా ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ను అందుబాటులోకి తీసుకువచ్చాం.ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో ఆరోగ్య సేవలు అందించే దిశగా ఇది తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తాము.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనంలో భాగంగా వినతులు స్వీకరించిన డెడికేషన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

గుంటూరు, జూన్ 17 : (మనం న్యూస్ ప్రతినిధి): స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి అధ్యయనం నిర్వహిస్తున్న డెడికేషన్ కమిషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా బుధవారం గుంటూరులోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,బీసీ సంఘాలు మరియు వివిధ వర్గాల నుంచి వినతులు, సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల కల్పన, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక,రాజకీయ సాధికారత, స్థానిక పాలనలో వారి ప్రాతినిధ్యం పెంపు తదితర అంశాలపై అభిప్రాయాలను సేకరించారు.వివిధ వర్గాల నుంచి అందిన వినతులు, సూచనలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు చైర్మన్ తెలిపారు.ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సమర్పించి స్థానిక సంస్థలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి,అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర నివేదిక రూపొందించడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,డి ఆర్ ఓ ఖాజావలి, ఆర్ డి ఓ శ్రీనివాస రావు,జిల్లా బి సి వెల్ఫేర్ అధికారి మయూరి,జడ్పీ సీఈవో జ్యోతి బసు,ఇతర శాఖల జిల్లా అధికారులు, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, యం పి డి ఓ లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## సర్‌కు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలి



**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ ఈనెల 15 నుంచి జూలై 14 వరకు జరుగుతుందని, బిఎల్ఓలు ప్రతి ఇంటికీ వచ్చి చేసే సర్వే ప్రక్రియకు నగర ప్రజలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించి,సరైన సమాచారం అందించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కె.మయూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రస్తుత జాబితాతో క్షుణ్ణంగా పరిశీలిస్తారని పేర్కొన్నారు.ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉన్నవారిని గుర్తించడంతో పాటు,పాత జాబితాలో ఉండి ప్రస్తుతం అక్కడ లేని వారి వివరాలను సేకరిస్తారన్నారు.సర్వే సమయంలో బీఎల్ఓలు ఇచ్చే రెండు ఫారాలను పూర్తి చేసి ప్రజలు వారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.సర్వే అనంతరం ఓటర్ల సంఖ్యను హేతుబద్ధీకరించి,పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచుతామన్నారు.ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా సిబ్బంది సర్వే చేస్తున్నారని,లాక్ చేసి ఉన్న ఇళ్లకు కూడా తిరిగి వస్తారని తెలిపారు. ప్రజలందరూ ఎటువంటి అపోహలకు గురి కాకుండా బీఎల్ఓలకు తగిన సమాచారం ఇచ్చి ఈ ఓటర్ల జాబితా సవరణను విజయవంతం చేయాలని కోరారు.

## శేషు బాబు పై అక్రమ కేసులు నిమ్మల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం

**ఉండి జూన్ 17** మనం న్యూస్ః పాలకొల్లు నియోజకవర్గంలో మంచినీటి ఇబ్బంది గురించి, కాలువల్లో కాలుష్యం, హామీల అమలు మంత్రి రామానాయుడుని ప్రశ్నించినందుకు , మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబుపై కేసులు పెట్టించడం మంత్రి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని వైస్సార్సీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ విమర్శించారు. మంత్రి రామానాయుడు ప్రోద్బలంతో దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో అవాస్తమైన, నకిలీ కంప్లైంట్ ఇప్పించి పోలీసులపై ఒత్తిడి చేసి కేసు నమోదు చేయించారని, పదే పదే విచారణ పేరుతో శేషుబాబుని పోలీస్ స్టేషన్ కి పిలిచి ఇబ్బంది పెట్టడం, వేధింపులకు గురి చేయడం దుర్మార్గమని బాలాజీ పేర్కొన్నారు. అక్రమ కేసులతో అరెస్టులు చేస్తే రాబోయే రోజుల్లో బలహీన వర్గాలందరం ఏకమై



రామానాయుడుని ఓడించి తీరుతామని, గతంలో కట్టా శివయ్య హత్యానంతరం నరసాపురం పార్లమెంటు ఎన్నికల్లో ఏవిధంగా బలహీన వర్గాలు ఐక్యతగా పనిచేసామో, అదేవిధంగా పాలకొల్లు నియోజకవర్గంలో రామానాయుడు ఓటమే ధ్యేయంగా పని చేసి ఓడిస్తామని హెచ్చరించారు.

## సర్ పై అప్రమత్తంగా ఉండాలి

**▶▶ వల్లభనేని వెంకట్రావు**

**తాడేపల్లి, జూన్ 17, మనం న్యూస్ః** ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తరణ సవరణ(సర్) నేపథ్యంలో ఓట్ల కూర్పులు, చేర్పులపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. బుధవారం 18 వ వార్డ్ లో వెంకట్రావు టీడీపీ నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తరణ సవరణ విజయవంతం చేయండంలో క్లస్టర్ ఇంచార్జ్ లు , యూనిట్ ఇంచార్జ్ లు ,బూత ఇంచార్జ్ లు కీలకపాత్ర పోషించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటంతోపాటు, జాబితాలో లోపాలు ఉంటే సరిదిద్దేలా సర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొలని అన్నారు.అర్హులందరూ జాబితాలో ఉండేలా దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జి. నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ సుబ్బారావు,లంకె సూర్య,కాకర్ల సాంబశివరావు కొమర చిన్న బచ్చయ్య, సురేష్, లక్ష్మీ ఈశ్వరమ్మ షేక్ అమీర్,హరి కృష్ణ,షేక్ రియాజ్,రవి,తదితరులు పాల్గొన్నారు.





### సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్‌కు

## కలెక్టర్ ఘన సన్మానం

**▶▶ వెంకటేశ్వర ప్రసాద్ సేవలు అభి నందనీయం**

**▶▶ జిల్లా కలెక్టర్ బాలాజీ**

**మచిలీపట్నం జూన్ 17,(మనం న్యూస్)ః** జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ యమ్. వెంకటేశ్వర ప్రసాద్ కు జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి లభించిన నేపథ్యంలో బుధవారం నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాలులో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిత్య యోగ సాధన అనంతరం వెంకటేశ్వర ప్రసాద్ ను కలెక్టర్ డికె బాలాజీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటేశ్వర ప్రసాద్ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణ తో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలందరికీ తెలియజేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో తనకు వెన్నుదన్నుగా నిలిచి విశిష్ట సేవలు అందించారన్నారు.ఎపి యోగ సభ తరపున చేస్తున్న యోగా కార్యక్రమాలలో వెంకటేశ్వర ప్రసాద్ స్వయంగా పాల్గొంటూ ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రాచుర్యం కల్పించారని , తద్వారా ప్రజలకు యోగా పట్ల మంచి అవగాహన కల్పించేందుకు అవిరళ కృషి చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో దాదాపు 2 సం వత్సరాలుగా యోగా సాధన చేస్తున్నానని, తనకు ఆరోగ్యంతో పాటు ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతత లభించడంతో ఉద్యోగ విధులు సజావుగా నిర్వహించగలుగుతు న్నానని, అందులకు జిల్లా కలెక్టర్కు, ఉచితంగా యోగ నేర్పిస్తున్న గురువులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో యోగ గురువులు ఘంటసాల గురునాధబాబు, మద్దాల చింతయ్య, శీలం రమేష్, వడ్డీ శ్రీనివాస్, అశోక్ మాస్టారు, ఆర్ డి ప్రసాద్ పలువురు యోగ సభ్యులు పాల్గొన్నారు..

## గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం'థీమ్ బేస్డ్'పార్కుల అభివృద్ధి:నగర కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 17( మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు నగరవాసులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే లక్ష్యంతో, నగరాన్ని మరింత హరితంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా శ్రీవాత్స బృందంతో కలిసి నగరంలోని పార్కుల అభివృద్ధి మరియు నగర సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంభర్ లో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న పార్కులను కేవలం సాధారణ ఖాళీ స్థలాలుగా కాకుండా, వినూత్నమైన 'థీమ్ బేస్డ్' విధానంలో దశల వారీగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్కులను పర్యావరణ పరిరక్షణ,పిల్లల క్రీడలు, వ్యాయామం మరియు కళాత్మక అంశాల వంటి నిర్దిష్ట థీమ్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే నగర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని,సమగ్ర మాస్టర్ ప్లాన్ను రూపొందించడంపై శ్రీవాత్స బృందం సిద్ధం చేసిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించాన్నారు.ఆయా ప్రతిపాదనలలో పలు కీలక సూచనలు చేస్తూ కొన్ని మార్పులు, చేర్పులు చేశామన్నారు. నగరంలో పార్కుల అభివృద్ధి ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు,నగర ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



# దోచుకున్న చోటికే వెళ్లి దోపిడీని క్రెడిట్‌గా చెప్పుకునే దుస్సాహసం, దౌర్భాగ్యం

▶▶ **మొండితోక సోదరుల**

## అసలు స్వరూపం బట్టబయలు

**నందిగామ,జూన్17(మనం న్యూస్):** ఈరోజు మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు చేసిన అనుచిత వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు సమావేశమై ఈ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ క్రింది అంశాలను నందిగామ ప్రజల ముందు ఉంచారు: మొండితోక జగన్మోహన్రావు హనుమంతుపాలెం జీ-ప్లస్-త్రీ స్థలం వద్ద పెట్టిన పత్రికా సమావేశం నందిగామ చరిత్రలో అత్యంత సిగ్గుచేటైన ఘటనగా మిగిలిపోతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆత్మహత్యలు, ఆత్మవంచనలే ఎక్కువగా జరుగుతాయి అనడానికి ఇది సజీవ సాక్ష్యమని వ్యాఖ్యానించారు. ఆయన ఎంచుకున్న వేదికను ప్రశ్నిస్తూ పేదల ఇళ్ల కోసం తెలుగుదేశం ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆ స్థలంలో, లక్షలాది రూపాయలతో వేసిన పునాదులను కూల్చి, కేంద్రం ఆమోదం రాకముందే గ్రావెల్ తోలించి కమిషన్లు దండుకున్న అదే చోటుకు తిరిగి వెళ్లి, నేడు 'క్రెడిట్ మాదే' అని కాగితాలు పట్టుకుని ప్రకటన చేయడం అహంకారం కాదని, ఇది తన నేరాన్ని తానే రుజువు చేసుకునే చేష్టగా నాయకులు అభివర్ణించారు.

### రెండు పాపాలు – ఒకటి కాదు అని ఎండగట్టారు

ఇది ఒక్క తప్పు కాదని, రెండు వేర్వేరు ప్రజాధన దుర్వినియోగాలు జరిగాయని నాయకులు వివరించారు.1. శాశ్వత భవనానికి కేంద్రం ఆమోదం రాకముందే ఆ స్థలంలో లక్షలాది రూపాయల గ్రావెల్ తోలించడం కేవలం కమిషన్ల కోసమే చేసిన అత్యుత్సాహమని, 2. అదే సమయంలో తాత్కాలిక భవనానికి రూ.70 లక్షలతో రంగులు వేయించడం శాశ్వత స్థలానికి ఆమోదం రాకముందే చేసిన మరో అనాలోచిత దుందుడుకు చర్య అని పేర్కొన్నారు.రెక్కలు ముక్కలు చేసుకుని ప్రజలు కట్టిన పన్నుల సొమ్ము ఈ రెండు తప్పుడు నిర్ణయాల్లో బుగ్గిపాలైందని, ఇది అభివృద్ధి కాదని, బుద్ధిలేని, జవాబుదారీతనం లేని దుర్వ్యయమని తీవ్రంగా విమర్శించార్రు. ఏడేళ్లుగా అడుగుతున్న ప్రశ్నలకు ఇప్పటికీ జవాబు లేదని నిలదీశారు మీ పాలనా కాలంలో కేంద్రీయ విద్యాలయం కోసం ...ఒక్క రూపాయి పెట్టి ఒక్క సెంట్ స్థలమైనా కొన్నారా?ఒక్క ఇటుక పెట్టి ఒక్క బిల్డింగ్ అయినా కట్టించారా?కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఈ పని కోసం ఒక్క రూపాయి నిధులైనా విడుదల చేయించారా?అని ఏడేళ్లుగా అడుగుతున్నా ఒక్క జవాబు ఇవ్వలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఈ ప్రశ్నలు అడగడమే తప్పన్నట్లు ప్రేలాపనలు చేస్తూ ప్రజలను అమాయకులుగా చూడాలని ప్రయత్నిస్తున్నారని, ఎందుకంటే జవాబు వారి దగ్గర లేదని, ఏడేళ్లుగా తామే మోసుకొస్తున్న కాగితాల కట్టే వారి చేతగానితనానికి, దోపిడీకి స్వయంగా సమర్పిస్తున్న సాక్ష్యమని స్పష్టం చేశారు. సొంత చానల్ సాక్షిగా బండారం బట్టబయలైందని తేల్చిచెప్పారు మీ సొంత వైసీపీ చానల్ సాక్షి టీవీ డిసెంబర్ 7, 2024న ప్రసారం చేసిన వార్తే ఈ విషయాన్ని చెప్తోందని నాయకులు గుర్తుచేశారు. ప్రధానమంత్రి అధ్యక్షతన డిసెంబర్ 6, 2024న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా కొత్తగా ఆమోదించిన 85 కేంద్రీయ విద్యాలయాల్లో, ఆంధ్రప్రదేశ్కు వచ్చిన 8 విద్యాలయాల్లో నందిగామ ఒకటిగా ఉందని ఆ వార్తలో స్పష్టంగా ఉందని తెలిపారు. డిసెంబర్ 6, 2024 నాటికి నందిగామ ఎమ్మెల్యేగా ఉన్నది శ్రీమతి తంగిరాల సౌమ్య అని, ఈ తేదీన కేంద్రీయ విద్యాలయం నందిగామకు శాంక్షన్ అయిన విషయం సాక్షి వార్తల్లో మాత్రమే కాదు, ప్రభుత్వ వెబ్సైట్లలో, గూగుల్లో వెతికినా స్పష్టంగా లభిస్తుందని, అలాంటప్పుడు ఈ క్రెడిట్ చోరీ కోసం ఏ ఆధారాలతో పదేపదే పత్రికా సమావేశాలు పెడుతున్నారు, చర్చకు రమ్మని సవాలు చేస్తున్నారు అన్నది నందిగామ అంతటి సందేహమని నాయకులు ప్రశ్నించారు. తాత్కాలిక భవనంలో క్లాసులు ప్రారంభించిన ఉత్తర్వులో, శాశ్వత భవనానికి స్థలం కేటాయించిన జి.వో.ఎం.ఎస్.నం.145 ఋఖీ 27-02-2026 లో, డిజైన్ నిధుల విడుదల ఉత్తర్వులు ఏ ఒక్కటి కూడా మొండితోక సోదరుల పాలనా కాలంలో జరగలేదని ఆ జీవోలు విడుదలైన తేదీలే ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తున్నాయని నాయకులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతిపాదన పంపిన తేదీ నుండి కేంద్రీయ విద్యాలయానికి అనుమతి వచ్చిన తేదీ వరకు, ప్రతి ఒక్క దశ తంగిరాల సౌమ్య పాలనా కాలంలోనే జరిగినట్లు తేదీలు స్పష్టంగా రుజువు చేస్తున్నాయని... ఇది కేవలం పేరు లేకపోవడం మాత్రమే కాదని, ఈ ప్రాజెక్టు పుట్టుక నుండి పూర్తయ్యే ప్రతి దశ తంగిరాల సౌమ్య కృషితో, ఎంపీ కేశినేని చిన్ని శ్రమతో, నారా లోకేష్ సహకారంతో మాత్రమే సాధ్యమైందని నొక్కిచెప్పారు.

### వాస్తవం తెలుసుకోవడం కష్టమా అని ప్రశ్నించారు

ఈరోజు ఎవరికైనా ఒక్క సెకను వెచ్చించి గూగుల్లో వెతికినా, ప్రభుత్వ వెబ్సైట్లో చూసినా ఈ తేదీలు, జీవోలు దొరుకుతాయని, ఇంత తేలికగా రుజువయ్యే వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి నెలనెలా ప్రెస్ మీట్ పెట్టడం , చర్చలకు రమ్మంటూ చాలెంజ్ లు చేయడం... ఇవన్నీ ఉనికి కోసం చేసే ప్రయత్నమేనని నాయకులు వ్యాఖ్యానించారు. ప్రతి సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోగల వేదికలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో పాత కాగితాల కట్టను పట్టుకు తిరగడం చూస్తే నవ్వు తప్ప మరేమీ రాదని పేర్కొన్నారు.

### వెంట వచ్చేవారికే సిగ్గుగా ఉందని ఎత్తిచూపారు

ఈ ధర్నాలకు, నిరసనలకు వెంట వచ్చే నాయకులను, కార్యకర్తలను అడిగితే ఈ పదేపదే రుజువైన అబద్ధాలకు మద్దతు పలకడం వారికి ఎంత ఇబ్బందికరంగా ఉందో తెలుస్తుందని, ఒకరు ఎమ్మెల్యేగా మరొకరు ఎమ్మెల్సీగా ఐదేళ్లు పదవులు అనుభవించి ఒక్క నిర్మాణం పూర్తి చేయలేక, తమ వైఫల్యాలకు సాక్ష్యమైన కాగితాల కట్టను పట్టుకుని ప్రజల ముందుకు రావడం గర్వించదగ్గ చరిత్ర కాదని, అది సిగ్గుపడాల్సిన చరిత్ర అని తేల్చిచెప్పారు. తాత్కాలిక భవనంలో చిరునవ్వులతో చదువుకుంటున్న విద్యార్థులు ఒకవైపు, కోట్లాది రూపాయలతో అత్యాధునిక జాతీయ స్థాయి కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి రూ.20 లక్షలతో ప్రణాళికలు రూపొందుతున్న వాస్తవం మరొకవైపు నందిగామ ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని, వాటి ప్రతిఫలాలను అనుభవిస్తున్నారని నాయకులు తెలిపారు. ఇదే ఆచరణలో అభివృద్ధి అని పేర్కొన్నారు. ఇంకా విచిత్రమైన విషయం ఏమిటంటే, నిన్నటి ప్రెస్ మీట్లో తన పరిపాలనా కాలంలో మున్సిపాలిటీని ఏ విధంగా ఇన్ని రకాలుగా దోచుకున్నారో ఆఖరికి చీపుర్లను కూడా వదలకుండా తన నోటితోనే ప్రజలకు వివరించారని నాయకులు గుర్తుచేశారు. ఆ కాలంలో ఈ మొండితోక సోదరుల దుర్మార్గాలను తట్టుకోలేక నాటి కౌన్సిలర్లు ఊరు వదిలి వెళ్లిపోవడం, చైర్ పర్సన్ తీవ్ర మనోవేదనకు గురికావడం నందిగామ ప్రజలు ఇంకా మర్చిపోలేదని పేర్కొన్నారు.



### హెచ్చరిక

తమ అజ్ఞానపూరితమైన ప్రయత్నాలను, వైఫల్యాలను, చేతగానితనాన్ని, కమిషన్లు దండుకునే అవినీతి స్వరూపాన్ని, ప్రజాధనాన్ని ఇష్టమొచ్చినట్లు దుర్వినియోగం చేసిన అత్యుత్సాహాన్ని పదేపదే ప్రజలకు తెలియజేసే ఈ పత్రికా సమావేశాలను ఇకనైనా కట్టిపెట్టడం మంచిదని, లేకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు హెచ్చరించారు.

# టీడీపీలో చేరిన నూతక్కి వైసీపీ నేత కొత్తపల్లి మోహన రావు



▶▶ **కండువా కప్పి పార్టీలోకి**

## ఆహ్వానించిన మంత్రి లోకేష్

**తాడేపల్లి, జూన్ 17, మనం న్యూస్:** మంగళగిరి నియోజకవర్గం నూతక్కి గ్రామానికి చెందిన వైసీపీ నేత కొత్తపల్లి మోహన రావు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి తన నివాసంలో టీడీపీలో చేరారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన మోరంపూడి గోపాలకృష్ణ, నూతక్కి జనార్ధన రావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, జూకపల్లి మధుబాబు, కే.కోటేశ్వరరావు, జిలుగు రాజు, బి.ఇస్సాకు, నూతక్కి వెంకట రావు, శ్రీనివాసరావు, నూతక్కి కోటేశ్వరరావు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో రెండేళ్లలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని, ప్రతిపక్షం దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, మంగళగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నూతక్కి గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు కిట్లు పంపిణీ..

▶▶ **జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు**



**విజయవాడ, జూన్,17,మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాలో బుధవారం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం కిట్లు పంపిణీ యం. కే.బేగ్ హై స్కూల్ నందు జరిగినది అందులో భాగంగా 284 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సంబంధించిన కిట్లను తీసుకెళ్లడం జరిగినది ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు అధ్యక్షత వహించినారు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం సమగ్ర శిక్ష అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది వారికి సహాయం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడు ముందుండి తోడుగా ఉంటుంది అని తెలియజేసినారు సహిత విద్య సమన్వయకర్త నారాయణ మాట్లాడుతూ సమగ్ర శిక్ష వారు విద్యార్థులకు వివిధ రకాలు అలవెన్సు్లు, భవిత కేంద్రం ద్వారా విద్యార్థులకు విద్యను అందించడం రకరకాల కార్యక్రమాల గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ఎం హుస్సేన్ , జిల్లాలోని ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిల్వల నివారణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి



## కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ,జూన్,17,(మనం న్యూస్):** వర్షపు నీటి నిల్వల నివారణకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం లబ్బీపేట, ఏ-కన్వెన్షన్ రోడ్, పైడయ్య రోడ్, ఫకీర్ గూడెం మెయిన్ రోడ్ తదితర ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షాలు కురిసిన సమయంలో బెంజ్ సర్కిల్, ఎంజీ రోడ్ పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థలో కనెక్టివిటీ సక్రమంగా ఉందా, ఎక్కడైనా గ్యాప్లు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.డ్రైనేజీ కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు గుర్తించిన గ్యాప్లను వెంటనే సరిచేసి, వర్షాల సమయంలో రహదారులపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రాణిగారితోటలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ను కమిషనర్ పరిశీలించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని, నాణ్యమైన భోజన సేవలు నిరంతరంగా అందేలా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ రామా రావు, సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళలు, పిల్లల భద్రత కోసం 'శక్తి టీమ్స్'కు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ దిశానిర్దేశం




**గుంటూరు జూన్ 17 (మనం న్యూస్ ప్రతినిధి):** జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో మహిళలు, పిల్లల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తూ శక్తి బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశించారు.ఈ సందర్భంగా శక్తి బృందాలతో సమావేశమైన ఎస్పీ, మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, ఆకతాయిల వేధింపులను నియంత్రించడం, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో, సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులను కొందరు పిల్లలు దుర్వినియోగం చేస్తూ చెడు మార్గాల వైపు వెళ్లే ప్రమాదం ఉందని పేర్కొన్న ఎస్పీ, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ పాఠశాలలు,కళాశాలల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని శక్తి బృందాలకు సూచించారు. అలాగే జిల్లాలోని పాఠశాలలు,కళాశాలలు, గ్రామాలు, హాస్టళ్లు,ప్రధాన కూడళ్లను సందర్శించి మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులు మోసగాళ్ల మాయమాటలను నమ్మకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ వర్గాలు, సాంకేతిక వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని కోరారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించి,ఆ యాప్ను మహిళల ఫోన్లలో ఇన్స్టాల్ చేయించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అది ఎలా ఉపయోగపడుతుందో వివరించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు,సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా బాలికల కోసం స్వీయ రక్షణ శిక్షణ తరగతులు నిర్వహించి,ఆకతాయిల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో నేర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయవచ్చని,పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయం అందిస్తారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ శక్తి బృంద సభ్యులు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# యోగాతో ఆనంద యోగం

**నిత్య యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం**

**ప్రతిఒక్కరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**(విజయవాడ.మనం బ్యూరో):** సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. యోగాతో ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని.. అందువల్ల ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్రలో భాగంగా బుధవారం విజయవాడ అర్బన్ పరిధిలోని బీఆర్టీఎస్ రోడ్డులో నిత్యయోగా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా సాధన అత్యంత అవసరమని పేర్కొన్నారు. యోగా కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాకుండా శరీరం, మనసు మధ్య సమతుల్యతను సాధించే సమగ్ర జీవన విధానమన్నారు. నిత్య యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని.. రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలను తగ్గించి సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులకు యోగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంచగా, ఉద్యోగులకు పనితీరు మెరుగుపడేందుకు దోహదపడుతుందని.. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పి.వాణి, సహాయ పౌరసరఫరాల అధికారి వి.శ్రీనివాసులు నాయుడు, ఆయుష్ జిల్లా అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, డీఎస్డీవో కోటేశ్వరరావు, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# సమష్టి కృషితో ఆదర్శ బ్లాకుగా

# ఆకాంక్షింత బ్లాకు

## ఇప్పటికే 27 ప్రగతి సూచికల్లో 100 శాతం ప్రగతి

## మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధికి చర్యలు

## జల్జీవన్ మిషన్ పనులపై ప్రత్యేక దృష్టి

## పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు

**విజయవాడ రూరల్, జూన్,17,(మనం న్యూస్)**ః ఎన్టీఆర్ జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాక ు లను ఆదర్శ బ్లాకులుగా తీర్చదిద్దేందుకు సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. పెనుగంచిప్రోలులో సంతృప్తి స్థాయికి తీసుకెళ్లాల్సిన 38 సూచికల్లో ఇప్పటికే 27 సూచికల్లో 100 శాతం పురోగతి సాధించినట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్బాబు తెలిపారు. వీలైనంత త్వరగా మిగిలిన 11 సూచికల్లోనూ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్బాబు బుధవారం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించారు. పెనుగంచిప్రోలులో జెడ్పీ బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాల స్థితిగతులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి.. సుస్థిర అభివృద్ధికి అనుసరిస్తున్న



విధానాలను అడిగి తెలుసుకున్నారు. జల జీవన్ మిషన్ పనులను కూడా పరిశీలించి పనుల పూర్తికి దిశానిర్దేశం చేశారు. గుమ్మడిదుర్రు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను సందర్శించారు. లింగగూడెం గ్రామంలోని పీఎంఏజీవై (గ్రామీణం) ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. తోటచెర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్నిపరిశీలించారు. శనగపాడులోని జీకేపీకే ఇన్నోవేటివ్ హబ్ను సందర్శించి.. ఆధునిక సాంకేతికత ద్వారా రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్బాబు ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో ప్రగతి సాధించేలా గౌరవ ప్రధాని దార్శనికతకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా 500కు పైగా బ్లాక్లను కేంద్రం ఆకాంక్షిత బ్లాకులుగా ప్రకటించిందని.. ఇందులో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 15 బ్లాకులు ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్లు/మండలాలు ఉన్నాయన్నారు. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత, భూగర్భ జలాల పెంపు, జలజీవన్ మిషన్ అమలు, వైద్యారోగ్యం-పోషణకు సంబంధించి కొన్ని సూచికల్లో కూడా పూర్తిస్థాయి ప్రగతి సాధనకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్తున్నామని, ఈ దిశగా అడుగులు వేస్తూ ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సారథ్యంలో బ్లాకు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అన్ని సూచికల్లో ప్రగతి దిశగా తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. తన మొదటి పర్యటన నాటికి రెండో పర్యటన నాటికి పోల్చితే చాలా అంశాల్లో ప్రగతి కనిపించిందని.. మిగిలిన అంశాల్లోనూ అభివృద్ధి చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతోనూ సమన్వయం సమావేశం నిర్వహించామని అశోక్బాబు వెల్లడించారు. కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, ఏబీపీ కోఆర్డినేటర్ జి.మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, జి.కొండూరు ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ బాలశంకరరావు, డీవైఎస్వో ప్రసాద్, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్లు మోహన్ సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# స్టేట్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా తోట సూర్య సుబ్బారావు

**హనుమాన్ జంక్షన్: జూన్ 17 ( మనం న్యూస్ )**ః ఆంధ్రప్రదేశ్లో ఏలూరు జిల్లా నూజివీడు మండలం పల్లెర్లమూడి కి చెందిన ఫోటోగ్రాఫర్ శివాజీ ఆధ్వర్యంలో నూతనంగా స్టేట్ అసోసియేషన్ ఏర్పాటు.చేశారు. నూతన అధ్యక్షులు గా తోట సూర్య సుబ్బారావు ( కాకినాడ జిల్లా ) జూకార్యదర్శి మదనపల్లి మధు ( అన్నమయ్య జిల్లా) కోశాధికారి దారా సాయికుమార్ ( విజయనగరం )ఎన్నికయ్యారు. అలాగే, ఈ ఎన్నికల ప్రక్రియను అత్యంత నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించిన రాష్ట్ర అసోసియేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ ఫోటోగ్రఫీ ఫ్యాకల్టీ, ప్రముఖ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ శివాజీ గత ఏడు నెలల నుంచి ఆంధ్రప్రదేశ్ లోని 28 జిల్లాలకు అసోసియేషన్ లీడర్లకు ఫోటోగ్రాఫర్లకు తెలియపరచి,వాట్సప్ గ్రూపు ద్వారా ఆన్లైన్ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ఓటింగ్ ప్రక్రియ జరిపించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించి. స్టేట్ అసోసియేషన్ను ఏర్పాటు చేశారు. ఫోటో గ్రాఫర్లందరి నాయకత్వంలో ఫోటోగ్రఫీ రంగానికి మరింత గౌరవం తీసుకురావడంతో పాటు, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, వృత్తి పరమైన అభివృద్ధి, సాంకేతిక నైపుణ్యాల పెంపు మరియు సేవా కార్యక్రమాల ద్వారా అసోసియేషన్ను ఉన్నత శిఖరాలకు తీసుకెల్తామని, కష్టాల్లో ఉన్న ఫోటోగ్రఫీ కుటుంబాలను ఆదుకుంటామని, ఆంధ్రప్రదేశ్లో రాయలసీమ ఉత్తరాంధ్ర కోస్తా ఆంధ్రాలో ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయిస్తామని మనస్పూర్తిగా ఆకాంక్షి0 చారు. మీ ఆశయాలు, ఆలోచనలు, కార్యాచరణలతో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ రంగం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని, ఆంధ్రప్రదేశ్లో మారుమూల గ్రామాలలో కూడా లోకల్ అసోసియేషన్ లను ఏర్పాటు చేస్తామని అందరికీ తెలియపరచారు. నూతన అసోసియేషన్ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ 28 జిల్లాలో అసోసియేషన్ నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ఎన్నికైన ఫోటోగ్రాఫర్ల కు శుభాకాంక్షలు తెలియ పరిచారు.























